క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

కరకగూడెం: నేడు మండల 33/11కేవీ ఉపకేంద్రంలోని 33కేవీ కరకగూడెం లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కరకగూడెం మండలం మొత్తం 3ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కరకగూడెం ఏఈ నరేందర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రమాదంలో గాయాలు

మణుగూరురూరల్: కారు–ఆటో ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుట్టమల్లారం వద్ద బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. క్షతగాత్రుడిని స్థానికులు వైద్యచికిత్సల కోసం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి ప్రాంతంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా భద్రాచలం తరలించారు. గాయాలపాలైన వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చిన్నారులకు వితరణ

కరకగూడెం: మండల పరిధిలోని రేగళ్ల వలస ఆదివాసీ గ్రామానికి చెందిన సుమారు 20 మంది చిన్నారులకు గ్రామీణ బ్యాంక్ కరకగూడెం బ్రాంచ్ మేనేజర్ గిరిబాబు బుధవారం దుస్తులు, తినుబండారాలు అందజేశారు. క్యాషియర్ బొల్లికొండ రాకేష్, బ్యాంక్ మిత్ర రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అశ్వాపురం: అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అశ్వాపురం మండల ఉపాధి హామీ సిబ్బంది కోరారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న పేస్కేల్, గత మూడు నెలల వేతనాల గురించి ఎంపీడీఓతో మాట్లాడారు. జేపీసీ ఉపాధ్యక్షుడు కాంతారావు, ఏపీఓ సీతారామయ్య, ఈసీ విజయకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప రాణి, ఆపరేటర్లు నర్సింహారావు, రాంబాబు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటిన విద్యార్థులు

అత్యధిక పాఠశాల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదు

- మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన పలువురు విద్యార్థులు

ఎస్సెస్సీ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. వివిధ మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ మార్కులు వచ్చాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.


చంద్రహాసిని


శ్రావ్య

దుమ్ముగూడెం: మండలంలో పది విద్యార్థులు 98.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. 8 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించగా.. వాటిల్లో 6 పాఠశాలలు గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలే. మంగువాయిబాడువా బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన పాలంచ చంద్రహాసిని ఇంగ్లీష్ మీడియం విభాగంలో 564 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావ్య తెలుగు విభాగంలో 526 మార్కులతో టాపర్‌గా నిలిచింది.

బూర్గంపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 84శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.బూర్గంపాడులోని మైనార్టీ గురుకుల పాఠశాల, ఉప్పుసాక గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. సారపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వల్లిశ్రీ అలివేణి 559 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచింది. సారపాక ప్రగతి విద్యానికేతన్‌లో తూము శ్రేయన్ 591 మార్కులు సాధించి, భద్రాచలం డివిజన్ టాపర్‌గా నిలిచాడు.


తల్లి సునితతో లోహిత

అశ్వాపురం: మండలంలో 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అశ్వాపురం జెడ్పీ స్కూల్ విద్యార్థి వి.విశాల్ 556 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. మండలం మొత్తంలో మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 33 మంది విద్యార్థులకు గాను 33 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థిని వెంగల లోహిత 549 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం, మండలంలో ద్వితీయ స్థానం సాధించింది.


చరణ్


హర్షిత

గుండాల: ఆళ్లపల్లి మండలంలో 123 మందికి 123 పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించగా.. గుండాల మండలంలో 98 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గుండాల జెడ్పీఎస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో పాటు మామకన్ను బాలుర ఆశ్రమ పాఠశాల, కాచనపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, స్పోర్ట్స్ పాఠశాల, శంభునిగూడెం బాలుర ఆశ్రమ పాఠశాల, గురుకుల, కస్తూర్బా, పాఠశాలల్లో విద్యార్థు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాల నుంచి పాలకుర్తి చరణ్ 530 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఆళ్లపల్లి మండలంలో.. ఆళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల, మర్కోడు హైస్కూల్, ఏజీహెచ్‌ఎస్ అనంతోగు, ఏహెచ్‌ఎస్ మర్కోడు, కేజీబీవీలోల్లోని వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా పాఠశాల కందిమల్ల హర్షిత 527 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది,


శ్రావ్యశ్రీకి స్వీటు తినిపిస్తున్న హెచ్‌ఎం వాజీద్

చంద్రుగొండ: మండలంలో 86శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రావ్యశ్రీ 546 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అన్నపురెడ్డిపల్లి మండలంలో విద్యార్థు 96శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ విద్యాలయంకు చెందిన 48 మంది విద్యార్థులకు 48 మంది పాస్సై 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అన్నపురెడ్డిపల్లిలోని టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల పాఠశాలకు చెందిన పి.రుచిత 556 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.


రుచిత


హాసిని

భద్రాచలంటౌన్: మండల వ్యాప్తంగా 83.24 శాతంగా ఉత్తీర్ణత నమోదైంది. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని హాసిని 600 మార్కులకు 569 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారిని టి.రమ అభినందనలు తెలిపారు.

ములకలపల్లి: మండలంలో 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్) విద్యార్థినులు శ్రీవర్షిత 544/600 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచింది.


శ్రీవర్షిత


సత్య అనిసీని

మణుగూరుటౌన్: మండలంలో సాధించి 92.29 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత శాతం ఉత్తీర్ణత సాధించారు. మున్సిపాలిటీలోని మాంటిస్సోరి శ్రీ సత్యభాస్కర పాఠశాలలో బి.సత్య అనిసీని 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.


స్పందన

కరకగూడెం: మండలంలో 96.52 శాతం ఉతీర్ణత నమోదైంది. స్థానిక జెడ్పీ పాఠశాల, భట్టుపల్లి కేజీబీవీ, అనంతారం పాఠశాలలో 100శాతం ఫలితాలు సాధించారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన జి.స్పందన 528 సాధించి మండల టాపర్ నిలిచింది.


యాస్మిన్


సాయి సంతోష్

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట జెడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాల (ఇంగ్లీష్ మీడియం), అశ్వారావుపేట జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల, అచ్యుతాపురం జెడ్పీఎస్ఎస్, మామిళ్లవారిగూడెం జెడ్పీఎస్ఎస్, నారాయణపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బీసీ బాలికల గురుకుల పాఠశాల, బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలల్లోనూ వందశాతం నమోదైంది. అలాగే పెదవాగు ప్రాజెక్టు, సున్నంబట్టి, భీమునిగూడెం, కావడిగుండ్ల, అశ్వారావుపేటలోని ఆశ్రమ గిరిజన పాఠశాలల్లోనూ వంద శాతం ఫలితాలు వచ్చాయి. కేవలం అనంతారం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 31 మందికి 30 మంది ఉత్తీర్ణులు కాగా ఒక్క విద్యార్థి ఫెయిల్ అయ్యాడు. అశ్వారావుపేటలోని ప్రభుత్వ జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్‌కె.యాస్మిన్ అత్యధికంగా 577 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో మండల టాపర్‌గా నిలిచింది. జవహర్ విద్యాలయానికి చెందిన పి.సాయి సంతోష్ అనే విద్యార్థి 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు.


మౌనిక

దమ్మపేట: మండల వ్యాప్తంగా విద్యార్థులు 99.70 శాతం ఉత్తీర్ణత సాధించారు. అంకంపాలెం బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆంగ్ల విభాగంలో వాడే మౌనిక, 575 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.


జానూ

చర్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 76 శాతంగా నమోదైంది. సత్యనారాయణపురంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె.జానూ 562 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రైవేటు విద్యాసంస్థలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

ప్రైవేటు స్కూళ్ల హవా


సాయి గంగాధర్

పినపాక: మండలంలో రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు సాయి గంగాధర్ 576 మార్కులతో మండలంలో ఫస్ట్ వచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో దిగినేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు..


విజయకేతనం చూపుతున్న విద్యార్థులు, విద్యాసంస్థల డైరెక్టర్లు

భద్రాచలంటౌన్: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చింతం గీతిక 574, తిరువీధుల చంద్రిక 565, ఈర్ల రాజకుమార్ 552 మార్కులు సాధించారు. విద్యార్థులను విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబులు అభినందించారు. అధ్యాపకుడు బషీర్ పాల్గొన్నారు.

చెరువుల మరమ్మతులు ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారంవారిగూడెం, మద్దికొండ, మొద్దులమడ, నందిపాడు, కోయ రంగాపురం, అనంతారం, ఊట్లపల్లిలోని చెరువులు, కాల్వలు, చెక్ డ్యాం మరమ్మతుల పనులను ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. పనులను నాణ్యత ప్రమాణాలుతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో డీటీ రామకృష్ణ, ఇరిగేషన్ డీఈఈ ఎల్ కృష్ణ, ఏఈఈ కేఎన్‌బీ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరి, ఆకుల శ్రీను, దివాకర్ పాల్గొన్నారు.

సాగర్ కాల్వకు తరలింపుతోనే నీటి కొరత

భద్రాచలంఅర్బన్: మిషన్ భగీరథకు నీటి కొరత మంత్రి తుమ్మల పుణ్యమేనని, జిల్లా ప్రజల గొంతెండడానికి ఆయనే కారణమని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మేడే ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా భద్రాచలం వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బండారు చందర్‌రావు భవన్‌లో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అశ్వాపురం మిషన్ భగీరథ మంచినీటి నిల్వ కేంద్రం నుంచి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా 9 వేల క్యూసెక్కుల నీటిని సాగర్ కాలువకు తరలింపు చేయడం వల్ల జిల్లాలో తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. గోదావరి నదిలో నీరు నిల్వ లేకపోవడంతో వారం రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించడం సాధ్యం కాకుండ పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, కె.బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కల్యాణ్‌బాబు

మణుగూరురూరల్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మండల కమిటీ సమావేశం బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇసంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా పొడుతూరి కల్యాణ్‌బాబు, ఉపాధ్యక్షుడిగా వెంకన్నలను ఎన్నుకున్నారు.